తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, ఫిబ్రవరి 4, 2026 | సంపుటి-2 సంచిక-46 పేజీలు-14

The Largest Readers Local Digital Daily



4 FEB

epaper.siridaily.com

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

## B.V. SHIVASHANKER RAO

MANAING DIRECTOR

# Happy BIRTHDAY SIR

www.siridaily.com

సిరి

People's Voice వార్తపత్రిక

*With best Wishes :*

## SIRI STAFF & MANAGEMENT

తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, ఫిబ్రవరి 4, 2026 | సంపుటి-2 సంచిక-46 పేజీలు-13
The Largest Readers Local Digital Daily

## సమస్యాత్మక మున్సిపాలిటీలపై నిఘా

- నేరచరిత్ర కలిగిన రౌడీషీటర్లపై ఫోకస్
- ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ గారి దృశ్య సమీక్ష
- మున్సిపల్ ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు లీగల్ అవగాహన


12




# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు!




అనుమతి లేకుండా చెట్ల నరికివేత

- కళ్ళు మూసుకున్న పంచాయతీ పాలకవర్గం
- దురాగతంపై ప్రజల ఆగ్రహం
- ఫిర్యాదులతో కదిలిన అటవీశాఖ
- విచారణ చేపట్టిన అధికారులు

13

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో అక్రమంగా చెట్ల నరికివేత ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామ పరిధిలో వేప చెట్లు దశాబ్దాలుగా నీడనిస్తూ, పర్యావరణానికి ఊపిరిగా నిలిచిన పెద్ద పెద్ద చెట్లను ఎవరి అనుమతి లేకుండా నరికివేయడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పాలకవర్గం కళ్లుమూసుకున్నట్టుగా వ్యవహరించడం వల్లే ఈ దురాగతం చోటు చేసుకుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెట్ల నరికివేత జరుగుతున్న సమయంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయాన్ని గమనించిన కొందరు వార్డు సభ్యులు మండిపడ్డారు. స్థానికులతో కలిసి వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. నరికివేయబడిన చెట్ల సంఖ్య, అనుమతులు ఉన్నాయా లేదా అన్న అంశాలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు.

హత్నూర, ఫిబ్రవరి 3(సిరి న్యూస్)



ఆ అర్ధరాత్రి.. ఒక్కసారిగా
## ఉలిక్కిపడ్డ గ్రామాలు

- ప్రధాన పార్టీల నాయకుల అరెస్టులు పోలీస్ స్టేషన్ లకు తరలింపు
- భారీ వాహనాలలో మట్టి తరలింపు
- రాత్రికి రాత్రే రోడ్డు మార్గం
- గ్రామాలలో మోహరించిన పోలీసు బెటాలియన్
- అర్ధరాత్రి ఉలిక్కిపడ్డ గుమ్మడిదల మండల గ్రామప్రజలు

8



## బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేసింది

- మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు బీఆర్ఎస్ బ్రహ్మరథం పడుతున్నారు
- నర్సాపూర్ మున్సిపల్ లో
- బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి


11

మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా పట్టణంలో 1వ,2వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థులు ఆరుట్ల సంగీత మల్లేశం, హమీద్‌ల తరుపున మంగళవారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఏ ఇంటికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని 2 వేల పింఛన్లు రూ.4 వేలు చేస్తానని, ఇండ్లు ఇస్తామని తులం బంగారం, మహిళలకు రూ.2,500 , రూ.5 లక్షల విద్యా గ్యారెంటీ ఇవ్వలేరని నిరుద్యోగ భృతి , స్కూటీలు రాలేదని,కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, స్కాలర్షిప్ ఆగిపోయాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.

నర్సాపూర్ ఫిబ్రవరి 3 (సిరి న్యూస్)



# ఆడబిడ్డకు ఆశీర్వాదం ఇవ్వండి

■ కాంగ్రెస్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తాకు పెరుగుతున్న ఆదరణ... పదవ వార్డుకు అభివృద్ధి బాట!


**రామాయంపేట, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్)** పదవ వార్డులో ఎన్నికల సందడి రోజురోజుకు ఉత్సాహంగా మారుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎని శెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా చేపడుతున్న ఇంటింటి ప్రచారం ప్రజల్లో విశేష స్పందన రాబడుతోంది. “ఆడబిడ్డను నమ్మండి... మీ ఆశీర్వాదంతో పదవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా” అంటూ ఆమె చేస్తున్న విజ్ఞప్తి ప్రజలను ఆకట్టుకుంటోంది. వార్డులోని ప్రతి కాలనీ, ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుంటున్న శ్రీవాణి అశోక్ గుప్తా మహిళలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నారు. వృద్ధుల సమస్యలు వింటూ వారికి భరోసా కల్పిస్తున్నారు. యువతతో మాట్లాడి ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టనున్నట్లు హామీ ఇస్తున్నారు. పదవ వార్డులో తాగునీటి సమస్య, డ్రైనేజీ ఇబ్బందులు, దెబ్బతిన్న రోడ్లు, మహిళల భద్రత, పిల్లల భవిష్యత్తు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆమె స్పష్టం చేశారు. “ప్రజల అవసరాలు తెలుసుకుని.. వారి అంచనాలకు మించి పనిచేయడం నా బాధ్యత” అని ఆమె తెలిపారు. రాజకీయాల్లో కొత్తగా అడుగుపెట్టినా ప్రజాసేవలో నిబద్ధత, పట్టుదల, ఆడబిడ్డగా బాధ్యత తన బలం అని చెబుతున్న శ్రీవాణి అశోక్ గుప్తాకు మహిళలు, యువత, వృద్ధుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. పదవ వార్డు అభివృద్ధి కోసం ఒక అవకాశం ఇవ్వండి. మీ ఆశీర్వాదమే నాకు శక్తి అంటూ ఆమె చేసిన పిలుపు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. ఈసారి పదవ వార్డులో పోటీ కేవలం ఓట్లకే పరిమితం కాకుండా.. అభివృద్ధి, సేవా భావం, మహిళా నాయకత్వానికి ప్రజలు మద్దతు తెలపనున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.













ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో..

# రామాయంపేటను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తా

- బిఆర్ఎస్ హాయంలో దోచుకోవడమే తప్ప అభివృద్ధి ఎంత మాత్రం లేదు
- నన్ను గెలిపిస్తే... ఊహించని విధంగా అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గజవాడ నాగరాజు గుప్తా

రామాయంపేట, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్) ప్రజలు తనపై నమ్మకం ఉంచి మరోసారి కౌన్సిలర్ గా గెలిపిస్తే వారి అంచనాలు తారుమారు అయ్యే విధంగా రామాయంపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని అధికార కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు అభ్యర్థి గజవాడ నాగరాజు గుప్తా తెలిపారు. మంగళవారం నాడు ఆయన మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఒకటో వార్డు, ఏడవ వార్డు, ఇతర వార్డుల్లో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. దాదాపుగా అన్ని వార్డుల్లో ఆయనకు ప్రజలు నీరాజనాలు పలికారు. టిఆర్ఎస్ పాలన లో దోచుకోవడమే అభివృద్ధి విషయంలో ఎంత మాత్రం దృష్టి సారించలేదని ఆయన దుయ్యబట్టారు.










## రామాయం పేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ ఇంచార్జి చిట్కుల మహిపాల్ రెడ్డి వెల్లడి...

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రామాయంపేట మున్సిపల్ ఇంచార్జ్ మైపాల్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫారాలు అందజేశారు. మంగళవారం నాడు జరిగిన సమావేశంలో రామాయంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బీ ఫారాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగర బో తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జి చిటుకుల మహిపాల్ రెడ్డి , పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, నాయకులు సరాఫ్ యాదగిరి,ఉప్పల రాజేష్,బైరం కుమార్,యాదగిరి, రమేష్ రెడ్డి, గజవాడ నాగరాజు,మధునాల స్వామి గౌడ్,దాకి స్వామి, దేమే యాదగిరి.వెంకుగారి శ్రీధర్ రెడ్డి,కమ్మరి రమేష్, కమల్ తదితరులు ఉన్నారు.








# రామాయంపేట మున్సిపల్ ఐదవ వార్డులో మార్పుకు నాంది



- ఆడబిడ్డపై నమ్మకం పెట్టండి
- బిజెపి అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా

**రామాయంపేట, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపల్ ఐదవ వార్డు ఈసారి ఒక కొత్త ఆశతో ముందుకు సాగుతోంది. ఆ ఆశకు రూపం ఇస్తోంది.. బిజెపి అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా... సేవే లక్ష్యంగా, ప్రజలే ప్రాధాన్యంగా ముందుకు సాగుతున్న ఆమె నడక, ఐదవ వార్డులో మార్పుకు బాటలు వేస్తోంది. రాజకీయాలకు కొత్తైనా, ప్రజల మనసులను గెలుచుకునే శక్తి ఆమె మాటల్లో, నడవడికలో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా మహిళల సమస్యలను అర్థం చేసుకుంటూ, వారి మనసులను తాకుతూ ఆమె నిర్వహిస్తున్న ప్రచారం ప్రత్యేకంగా నిలుస్తోంది.

### ఇంటింటా ప్రచారం.. ప్రజలతో అనుబంధం....


5వ వార్డులో ఇంటింటా తిరుగుతూ, మహిళల కష్టాలను శ్రద్ధగా వింటూ, వృద్ధుల వేదనకు స్పందిస్తూ... మీ ప్రచారం పేరుతో కాదు, ప్రజలతో నిజమైన అనుబంధంతో పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా ముందుకు సాగుతున్నారు. "ఆడబిడ్డను ఆశీర్వదించండి... మీ వార్డును అభివృద్ధి చేస్తా" అన్న ఆమె మాటలు మహిళల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి.

### అధికారం కాదు.. సేవే సంకల్పం.

నీటి సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు, రోడ్ల దుస్థితి, మహిళల భద్రత, పిల్లల భవిష్యత్తు వంటి సమస్యలను ఆమె ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. "ప్రజల సమస్యలు నా సమస్యలే... ఎల్లవేళలా మీతోనే ఉంటా" అనే హామీ ఐదవ వార్డులో ప్రజల నమ్మకాన్ని బలపరుస్తోంది . ఆమె రాజకీయాల్లోకి రావడం అధికారం కోసం కాదు.. ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతోనే అన్న భావన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోం ది. మహిళల్లో కొత్త ఉత్సాహం "ఒకసారి నమ్మకం పెట్టి అవకాశం ఇవ్వండి" అంటూ ఆమె చేస్తున్న పిలుపు మహిళల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపుతోంది. ఆడబిడ్డగా వచ్చిన నాయకురాలిలో తమ భద్రత, తమ ఆశలు, తమ భవిష్యత్తు కనిపిస్తున్నాయని మహిళలు భావిస్తున్నారు. ఈసారి పోటీ కేవలం ఓట్లకే కాదు... రామాయంపేట మున్సిపల్ ఐదవ వార్డులో ఈసారి పోటీ కేవలం ఓట్ల కోసం కాదు. నమ్మకానికి, ఆశీర్వాదానికి, మార్పుకు.. అందుకే ఐదవ వార్డులో పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా గుప్తా అడుగులు మార్పుకు నాంది పలుకుతున్నాయనే విశ్వాసం ప్రజల్లో పెరుగుతోంది.








## అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ బీ-ఫారమ్‌లు అందజేసిన ఆదర్శ్ రెడ్డి

రామచంద్రపురం(సిరి న్యూస్ 04): పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బీ-ఫారమ్‌లను ఆయన మున్సిపాలిటీలో పోటీచేయన్నున్న అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీకి చెందిన 18 వార్డులు, ఇస్నాపూర్ మున్సిపాలిటీకి చెందిన 26 వార్డుల అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ బీ-ఫారమ్‌లు అందజేశారు. అదేవిధంగా జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదాల ప్రాంతాలకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ బాధ్యతలను ఆయా పార్టీ ఇంచార్జ్‌లకు అధికారికంగా అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఇంద్రేశం మున్సిపాలిటీ ఇంచార్జ్ గోసుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




## లాడే మనిలా మల్లేశం ఇంటింటి ప్రచారం

సంగారెడ్డి ఫిబ్రవరి 04 ( సిరి న్యూస్ ) మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ బలపరిచిన సంగారెడ్డి పట్టణ 36వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లాడే మనిలా – మల్లేశం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో ఇంటింటా తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, తమను ఆశీర్వదించాలని కోరారు. 36వ వార్డు అభివృద్ధికి తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చింత సాయినాథ్ జన్మదిన వేడుకలు

సంగారెడ్డి ఎమ్మెల్యే గౌరవనీయులు చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ జన్మదిన వేడుకలు సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





## పుట్టి విజయలక్ష్మి యాదగిరికి

# పెరుగుతున్న ఆదరణ

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కడుతున్న వైనం...
గత అనుభవమే ప్రధాన బలం...
గడపగడపకు వెళ్లి ప్రచారం.

**రామాయంపేట, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీ 12వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్టి విజయలక్ష్మి జోష్‌తో సాగిస్తున్న ప్రచారం ఊపందుకుంది. రెండుసార్లు మాజీ ఎంపీపీగా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా చేసిన అనుభవం ఆమెకు ఈ ఎన్నికల్లో ప్రధాన బలంగా మారింది. మంగళవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వార్డులోని ప్రతి వీధిలో కార్యకర్తలతో కలిసి తిరుగుతూ విజయలక్ష్మి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మాజీ ఎంపీపీగా గ్రామీణ ప్రాంత అభివృద్ధికి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పట్టణ సమస్యల పరిష్కారానికి తాను చేసిన సేవలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని ఆమె తెలిపారు. అనుభవం, పనితనం, ప్రజలకు అందుబాటులో ఉండే నైజమే తన విజయానికి కారణమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు 'కారు' గుర్తుతో నినాదాలు చేస్తూ వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చారు. ప్రచారం సాగుతున్న కొద్దీ బీఆర్ఎస్ కారు దూసుకుపోతుండటంతో 12వ వార్డులో గెలుపు ఖాయమనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది... ప్రచారంలో వార్డు ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, పార్టీ నాయకులు పుట్టి స్వామి, అక్కల సిద్ధిరాములు తో పాటు మరికొంత మంది పాల్గొన్నారు.











# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



సంగారెడ్డి ఫిబ్రవరి 04(సిరి న్యూస్ ) సంగారెడ్డి పట్టణ 5వ వార్డుకు చెందిన AIMIM పార్టీ నాయకులు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు. సంగారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసిత్ (లడ్డు), 5వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి యూనిస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో వీరు అధికారికంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, పార్టీ ఇన్‌చార్జి రాజనర్సు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరినవారు... MIM 5వ వార్డు అధ్యక్షుడు షేక్ షరీఫ్‌తో పాటు సయ్యద్ జాఫర్ హుస్సేన్, సయ్యద్ సలీముద్దీన్, హాజీ, అబ్బాస్, రజిద్దీన్, రుషి, నబి, మజీద్, ఖలీల్, తాహేర్, జకీర్, ఇమ్రాన్, తలఫ్ తదితరులు కలిపి సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, సమన్వయంతో పని చేసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్షద్, మసూద్, సిరాజ్ హైమద్, జహీరోద్దీన్, మినిరోద్దీన్, సమీర్, మూజమిల్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చింత సాయినాథ్ అందరి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగింది.




# బీఆర్ఎస్ అభ్యర్థులని గెలిపించండి

- ఎన్నికల అబ్జర్వర్ మఠం బిక్షపతి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్

**సదాశివపేట. ఫిబ్రవరి 3: (సిరి న్యూస్)** 17 18 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థులు కామిల్ ఎండి లతీఫ్ వార్డులో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల అబ్జర్వర్ మటన్ బిక్షపతి, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17, 18 వ వార్డు అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు వీరిని గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు. వార్డు అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. అభ్యర్థులు ఎండి లతీఫ్, కామెల్ మాట్లాడుతూ కౌన్సిలర్ లాగా మమ్మల్ని గెలిపించినట్లయితే 24 గంటలు అందుబాటులో ఉంటామని ప్రజా సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు కోదూరు అంజయ్య, సలావుద్దీన్, నర్సింలు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





# ఆ అర్ధరాత్రి.. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ గ్రామాలు





- ప్రధాన పార్టీల నాయకుల అరెస్టులు పోలీస్ స్టేషన్ లకు తరలింపు
- భారీ వాహనాలలో మట్టి తరలింపు
- రాత్రికి రాత్రే రోడ్డు మార్గం
- గ్రామాలలో మోహరించిన పోలీసు బెటాలియన్
- అర్ధరాత్రి ఉలిక్కిపడ్డ గుమ్మడిదల మండల గ్రామప్రజలు

అర్ధరాత్రి అందరిని... అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించిన రోజు.. పోలీసులు ఎక్కడపడితే అక్కడ భారీ గుంపులలో మోహరింపు.. రోడ్డు ఏర్పాటుకు భారీ వాహనాలలో మట్టి తరలింపు.. తెల్లవారితే ఒకటే గ్రామాలలో భయాందోళన... ప్రజలు ఏమిటి ఆ సమస్య అంటూ జనాలలో భయం.. అలా వంద రోజులపాటు గ్రామాలన్నీ అట్టుడికి పోయినాయి. మండల ప్రజలందరూ ఏకతాటిపై ప్రజా వేదికలను ఏర్పాటు చేసి వ్యతిరేకానికి పోరాటం చేసి నా రోజు ఫిబ్రవరి 4 అర్ధరాత్రి అదే నల్లవల్లి డంప్ యాడ్..

**(గుమ్మడిదల, సిరి న్యూస్)** ఫిబ్రవరి 4వ తేదీ అర్ధరాత్రి గుమ్మడిదల మండలం అట్టుడికి పోయింది. గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి, ప్యారా నగర్ అటవీ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకొని అర్ధరాత్రి ఒక్కసారిగా పోలీసుల మోహరింపుతో మండలంలోని ప్రధాన పార్టీల నాయకులను అరెస్టు చేసి వివిధ ప్రాంతాలలో ఉన్న పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఎవరికీ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఎందుకు అరెస్టు చేస్తున్నారన్న విషయం కూడా ఎవరికీ తెలియదు. భారీ వాహనాలతో ప్రధాన రహదారి నుండి డంపింగ్ యార్డ్ వరకు రాత్రికి రాత్రి వాహనాలలో మట్టి తరలించి రోడ్డు వేశారు. తెల్లవారేసరికి ఒక్కసారిగా మన ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరుగుతుందని దీనివల్ల పట్టణ ప్రాంతంలో ఉన్న చెత్త చేదారాన్ని అంతా తీసుకువచ్చి ఇక్కడ వేయడం జరుగుతుందని అన్ని గ్రామాల ప్రజలకు తెలిసింది. ఒక్కసారిగా జనమంతా రోడ్లపైకి వచ్చేశారు. కానీ అప్పటికే భారీ స్థాయిలో ప్రధాన కూడలిల వద్ద పోలీసుల మోహరింపు ఉండడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి. ఎవరు ఆందోళన చేపట్టిన పోలీస్ స్టేషన్ లకు తరలించేందుకు పోలీసులు వాహనాలతో సిద్ధంగా ఉన్నారు. సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్ లో ఉన్న ప్రధాన పార్టీల నాయకులు ఇండ్లకు చేరుకున్నారు. ఆందోళన కార్యక్రమాలను చేపట్టుకుంటూ ముందుకు పోయారు. చివరికి అన్ని గ్రామాల మద్దతుతో అన్ని వర్గాల సహకారంతో ప్రమాణ కూలీల వద్ద వివిధ రూపాలలో ఆందోళన నిరసన కార్యక్రమాలను చేపట్టి చివరికి పనులను కొనసాగించకుండా ప్రయత్నం చేశారు. 100 రోజులపాటు జరిగిన ఆందోళన కొలికి రాకముందే పనులను నిలిపివేశారు.










# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి కావాల్సిందే
- అతి త్వరలో మినీ ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్ళ ప్రారంభం
- చెరువులు, కుంటలు ఆక్రమణల పై ఉక్కుపాదం మోపండి
- రెండు ఎకరాల్లో స్లాటర్ హౌస్
- జిహెచ్ఎంసి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, ఫిబ్రవరి 3, (సిరి న్యూస్):** అమీన్పూర్, పటాన్ చెరు బల్దియా సర్కిల్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు అమీన్పూర్ సర్కిల్ల పరిధిలోని డివిజన్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికలపై చర్చించారు. ప్రధానంగా మినీ ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, ఇండోర్ స్టేడియం, అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని సూచించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న వార్డు కార్యాలయాన్ని ప్రత్యేకతను పూర్తి చేయాలన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలో గల వివేకానంద స్టేడియం అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 27 కోట్ల రూపాయలు మంజూరు చేశాయని. పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలో రెండు ఎకరాల విస్తీర్ణంలో స్లాటర్ హౌస్ (పశు వదశాల) నిర్మించబోతున్నట్లు తెలిపారు. 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో..ఆధునిక వసతులతో, నూతన టెక్నాలజీతో నిర్మాణం చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములలో లేఔట్లు, అనుమతి లేని నిర్మాణాలు, అక్రమంలో కొనసాగకుండా క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ .. కబ్జాదారుల పైన ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, పటాన్చెరు ఎమ్మార్వో హరిబాబు, రామచంద్రపురం తహసిల్దార్ సరస్వతి, విద్యుత్ శాఖ డిఈ భాస్కరరావు, నీటిపారుదల శాఖ ఈ ఈ ఛ భీమ్, డిఈ రామస్వామి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో సమీక్ష సమావేశం

**పటాన్ చెరు, ఫిబ్రవరి 3, (సిరి న్యూస్):** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రతి వార్డులో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని అభ్యర్థులకు సూచించారు. ముఖ్యంగా ఇంటింటా ప్రచారం (డోర్ టు డోర్ క్యాంపెయిన్) నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమై పార్టీ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. తమ తమ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడ మే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, తెల్లాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన నాయకులు మెరాజ్ ఖాన్, పాండు, తదితరులు పాల్గొన్నారు.



## న్యాల్కల్ జాతరలో హోరా హోరి గా కుస్తీ పోటీలు



**న్యాల్కల్ మండలం {సిరి న్యూస్}** న్యాల్కల్ మండలంలో గత మూడు రోజులుగా జరుగుతున్న జాతరలో భాగంగా నేడు కుస్తీ పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక నుండి పదుల సంఖ్యలో మల్ల యోధులు పాల్గొని కుస్తీ పడ్డారు.అధిక సంఖ్యలో మల్లాయోధులు పాల్గొనడం వలన నిర్వాహకులకు కాస్త ఇబ్బంది కలిగిన హద్నూర్ SI సుజీత్ గారు కలుగచేసుకొని పోటీలను విజయవంతం చేశారు. హోరా హోరిగా సాగిన ఈ కుస్తీపోటీలలో హైదరాబాదుకు చెందిన కుషాల్ గారు గెలుపొంది నిర్వాహకులనుండి 25000 రూపా యల నగదు పారితోశకం SI సుజీత్ గారి చేతులమీదుగా అందుకున్నారు పోటీలఅనంతరం SI గారు మాట్లాడుతూ కుస్తీపోటీలో పాల్గొన్న ప్రతిఒకరిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు మా సిబ్బంది సహాయ సహాకారాలు ఉంటాయని పోటీలు నిర్వహించిన జాతర ఉత్సవ కమిటీ నీ అభినందించారు

**చుట్టూ జనం కేరింతలు---**

దాదాపు రెండు నుండి మూడు వేయిల మంది ప్రజల ల మధ్య లో చప్పట్లు,డప్పుల మోత లతో కుస్తీ పోటీలు జరగడంతో . నువ్వా..నేనా అంటూ సవాళ్లు. ప్రేక్షకులకు చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ ఉగ్రూతలూగించే ఆట కుస్తీమే సవాల్ కుస్తీ పోటీలు. క్రికెట్, పుట్ బాల్స్, బాక్సింగ్ వంటి ఆటలకు టీవీలకు అతుక్కుపోయే నేటి రోజుల్లో కుస్తీ పోటీలకు పల్లెల్లో క్రేజ్ తగ్గలేదు. ఏ మారుమూల గ్రామంలో కుస్తీ పోటీలు జరిగినా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వెళ్లి కుస్తీ పోటీల్లో పాల్గొంటూ కుస్తీ పోటీలను తిలకిస్తారు.

**★ *MP*సురేష్ శెట్కార్ గారి రాక**



జహీరాబాద్ MP సురేషశెట్కార్ గారి రాకతో ఒక్కసారిగా జాతర మొత్తం జనసంద్రంగా తలపించింది కాసేపు కుస్తీపోటీలు విక్షించిన MP గారు విజేతలకు బహుమతులు అందజేశారు అనంతరం పీర్ సాహెబ్ దర్గాలో చాదర్ సమర్పించి ఆశీస్సులు పొందారు. జాతర ఉత్సవ కమిటితో ముచ్చటించి అవసరాలు తెలుసుకుని తప్పకుండా అవసరమైన బోరు, రోడ్డు ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు కుల,మత, జాతి, ప్రాంతం తేడా లేకుండా దర్శనానికి జాతరలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వ్యవహారించాలని కమిటీనీ సూచించారు.MP గారితో పాటు మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, సిద్ధయ్య స్వామి, గోపాల్ రెడ్డి,బసంతపూర్ శ్రీనివాస్ రెడ్డి అశ్విన్ పటేల్,ప్రకాష్ పటేల్,సుధాకర్,కాశినాథ్ గారు మరియు న్యాల్కల్ మండలం కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బి ఫాం నీకా నాకా.. ఉత్కంఠతకు తెరా..


- అభ్యర్థులను ప్రకటించిన ప్రధాన పార్టీలు
- బీఫామ్ వచ్చిన అభ్యర్థుల్లో ఆనందం
- ఆశించి భంగపడిన అభ్యర్థిలో నిరాశ
- బీఫామ్ రాని అభ్యర్థులు పార్టీలకు మద్దతు పలికేనా

**(గుమ్మడిదల, సిరి న్యూస్)** ఉపసంహరణకు మంగళవారం చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీల తరపున నిలబడిన అభ్యర్థులకు బీఫాములను అందజేశారు. పార్టీలలో వార్డ్ కౌన్సిలర్లుగా పోటీ చేయడానికి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులందరూ పార్టీ తరపున బీఫామ్ అందుకున్న అభ్యర్థులు సమర్పించడం జరిగింది. దీనితో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారు కావడం తో పాటు వారికి గుర్తులను సైతం కేటాయించడం జరిగింది. పార్టీ తరపున ఆశించి బంగపడిన అభ్యర్థులు నిరాశతో వెనుదిరిగారు. మరికొందరిని పార్టీలలోని ప్రధాన నాయకులు బుజ్జగింపులు నచ్చజెప్పే ప్రయత్నాలు చేశారు. మరికొందరిని తాను ఈ వార్డులోనే పోటీ చేస్తా లేకుంటే లేదు అంటూ అభ్యర్థులను సైతం ఏదో ఒక వార్డులలో సర్దుబాటు చేసి బి ఫామ్ అందించడంతో పట్టు ఉన్న లేకున్నా ఆ వార్డులలో పోటీ చేయడానికి సిద్ధమై ప్రచారాలను కొనసాగిస్తున్నారు.

## ఎన్నికల రంగంలో 94 మంది అభ్యర్థులు

గుమ్మడిదల మున్సిపాలిటీలోని 22 వార్డు కౌన్సిలర్ పోటీకి గాను అన్ని పార్టీలు కలిపి 94 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నుండి 22 మంది, బిఆర్ఎస్ పార్టీ నుండి 22 మంది, బిజెపి నుండి 20, బిఎస్పి నుండి ఒకరు, సిపిఐ నుండి ఒకరు, రాజ్యాధికార పార్టీ నుండి ఇద్దరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి ఒకటి, స్వతంత్ర అభ్యర్థులు 25 మందితో కలిపి మొత్తం 94 మంది అభ్యర్థులు పోటీలలో పాల్గొంటున్నారు.





# రిటర్నింగ్ అధికారికి కౌన్సిలర్ అభ్యర్థులు కాంగ్రెస్ బీ ఫారమ్స్ దాఖలు

**గుమ్మడిదల రూరల్ , ఫిబ్రవరి 3 ( సిరి న్యూస్ )** మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బీ ఫారమ్స్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దాఖలు చేశారు మంగళవారం గుమ్మడిదల మున్సిపాలిటీలో నామినేషన్ ల ఉపసంహరణ బీ ఫారమ్స్‌ను అందజేత సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 22 వార్డులకు గాను 22 మంది అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బీ ఫారమ్స్‌ను అందజేశారు 22 మంది అభ్యర్థులు ఒక్కొక్కరుగా వెళ్లి వారి వారి ఎన్నికల అధికారికి బీ ఫారమ్స్‌ను అందించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం వల్లే అభివృద్ధి జరుగుతుందని ప్రతిపక్ష పార్టీల వల్ల ఎలాంటి ఫలితం ఉండదని ప్రలోభాలకు గురికాకుండా అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

---

# ప్రజలలో బి ఆర్ ఎస్ పార్టీపై విశ్వాసం పెరుగుతుంది

- 22 స్థానాల్లో బీఆర్ఎస్ జండా ఎగరవేస్తాం
- పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు
- కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపు
- గుమ్మడిదల మున్సిపాలిటీ ఇంచార్జ్ పట్నం మాణిక్యం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 3( సిరి న్యూస్ ):** ప్రజలలో పార్టీపై రోజురోజుకు విశ్వాసం పెరుగుతుందని గుమ్మడిదల మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి పట్నం మాణిక్యం తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గుమ్మడిదల మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న 22 మంది అభ్యర్థులకు పార్టీ బీఫామ్‌లను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ ఇంచార్జ్ పట్నం మాణిక్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ పూర్తిస్థాయిలో ఎన్నికల బరిలో నిలిచిందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ప్రతి వార్డులో పార్టీ కమిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారం క్రమబద్ధంగా కొనసాగుతోందని, ప్రజల్లో పార్టీపై విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. గత పాలనలో మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులే ఎన్నికల్లో పార్టీకి ప్రధాన బలంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆర్డినేటర్ తొంట ఆంజనేయ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, హుస్సేన్, మొగులయ్య, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, పి.శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఫయాజ్, పోచయ్య, సత్యనారాయణ, వీరస్వామి గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

**పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు**

పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవని, నాయకత్వం నుంచి బూత్ స్థాయి కార్యకర్త వరకు అందరూ ఒకే దిశగా ముందుకు సాగుతున్నారని ఇంచార్జ్ పట్నం మాణిక్యం తెలిపారు. పార్టీ నిర్ణయాలపై స్పష్టత ఉందని, అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత పాటించామని వివరించారు. ఎవరికీ అన్యాయం జరగలేదని, పార్టీ ప్రయోజనాలే ప్రధానంగా నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. పార్టీ నిర్ణయాలే అందరికీ మార్గదర్శకమని, వాటిని గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి వార్డులో పార్టీ కమిటీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ప్రచారంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా కార్యాచరణ సాగుతోందని తెలిపారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.




# బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేసింది

- మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు బీఆర్ఎస్ బ్రహ్మరథం పడుతున్నారు
- నర్సాపూర్ మున్సిపల్ లో
- బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ ఫిబ్రవరి 3 (సిరి న్యూస్)**మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా పట్టణంలో 1వ,2వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థులు ఆరుట్ల సంగీత మల్లేశం, హమీద్ ల తరుపున మంగళవారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ఏ ఇంటికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని 2 వేల పింఛన్లు రూ.4 వేలు చేస్తానని, ఇండ్లు ఇస్తామని తులం బంగారం, మహిళలకు రూ.2,500 , రూ.5 లక్షల విద్యా గ్యారెంటీ ఇవ్వలేరని నిరుద్యోగ భృతి , స్కూటీలు రాలేదని,కేసీఆర్ కిట్ , న్యూట్రిషన్ కిట్, స్కాలర్ షిప్ ఆగిపోయాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి, మభ్యపెట్టారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.

## కెసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడే బాగుండేది

కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడే మంచిగా ఉండేదని ప్రజలు చెబుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కార్యక్రమాలను ప్రజలు గుర్తుచేసుకుంటూ కారు గుర్తు కే ఓటేస్తామని బాహాటంగా చెబుతున్నారని వెల్లడించారు.

## ఎంపీగా గెలిచి నర్సాపూర్ కి చేసిన అభివృద్ధి ఏమీ లేదు


కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ధరలు నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి, జీరో అకౌంట్ లో 15 లక్షలు రూపాయలు వేస్తామని ప్రజలను బీజేపీ ప్రభుత్వం మోసం చేసిందని రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఉన్న బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చేయి చూపారని మెదక్ ఎంపీగా గెలిచి నర్సాపూర్ నియోజకవర్గానికి నయా పైసా తీసుకురాలేకపోయారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు బడేబాయ్, చోటేబాయ్ అంటూ కలిసిపోయి ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కాయని అన్నారు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏకమై బీఆర్ఎస్ ను ఓడించాలని చూస్తున్నాయని, ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. 1వ, 2వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థులు ఆరట్ల సంగీత మల్లేశం, హమీద్ లను కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నయిూ మొద్దీన్, జడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు గోపి, మాజీ సర్పంచ్ లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యాత్మక మున్సిపాలిటీలపై నిఘా

- నెరచరిత్ర కలిగిన రౌడీషీటర్లపై ఫోకస్
- ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ గారి దృశ్య సమీక్ష
- మున్సిపల్ ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు లీగల్ అవగాహన





**మెదక్ ఫిబ్రవరి,03(సిరిన్యూస్)** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా నేపథ్యంలో మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి,ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అధికారులతో దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికలను పూర్తి శాంతియుతంగా, స్వచ్ఛందంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని డీజీపీ ఆదేశించారు. నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, రిస్క్ ఎలిమెంట్స్ పై ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల,పోలీస్ స్టేషన్ వారీగా సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్ రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. మున్సిపల్ ఎన్నికల చట్టాలపై రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు పోలీసు అధికారులకు సమగ్ర లీగల్ అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీజీపీ అడిగిన ప్రశ్నలకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భద్రతా చర్యలు, బందోబస్తు ప్రణాళికలు, పోలీసు బలగాల వినియోగంపై వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగా నాయక్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ చైర్మన్ పదవికి పోటాపోటీ




**తూప్రాన్ ఫిబ్రవరి 03 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 16 వార్డులు ఉండగా బి ఆర్ ఎస్ పార్టీ నుండి 16 మంది పోటీ ఉండగా కాంగ్రెస్ పార్టీ నుండి 16 మంది పోటీదారులు బిజెపి నుండి 16 వార్డులలో పోటీదారులు పోటీ చేస్తున్నారు ఇండిపెండెంట్ ఇతర పార్టీలకు చెందిన వారు పోటీలో ఉన్నారు అన్ని పార్టీల పోటీదారులకు బి ఫాం ఇవ్వడంతో చైర్మన్ పదవికి పోటాపోటీ నెలకొంది చైర్మన్ పదవికి బిఆర్ఎస్ పార్టీ నుండి ముగ్గురు పోటీలో నువ్వా నేనా అన్నట్టు పోటీ పడుతున్నారు కాంగ్రెస్ పార్టీ నుండి 5 మంది పోటీలో నిల్చుంటున్నారు బస్తీమే సవాల్ దేక్ లెఈంగె ఒకరిని మించి ఒకరి ప్రచారం ఖర్చులకు కూడా ఎనకకు తగ్గని నాయకులు పోటా పోటీ పడుతున్న నాయకులు వేచి చూడాలి చైర్మన్ సీటు ఎవరిని వరిస్తుందో ఇంత మొత్తంలో ఖర్చుపెట్టి ఏమి సాధిస్తారు సంపాదిస్తారు వేచి చూడాల్సిందే జనం మెచ్చిన నాయకామని ఎవరవుతారు చక్రం ఎవరు తింపేది అనే ఆలోచనలు విశ్లేషకులు భావిస్తున్నారు

# బూరుగడ్డలో ఘనంగా మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు

- హాజరైన ప్రముఖులు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కౌడిపల్లి డిసెంబర్ 3 ( సిరి న్యూస్ )** మండల పరిధిలోని బూరుగడ్డలో శ్రీ గొల్ల కర్మ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు నాల్గవ రోజు వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాగవెల్లి , బోనాలు ఒగ్గు శేఖర్ పూజారి బృందం ఆధ్వర్యంలో ఉత్సవాలను కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు .జాతర ఉత్సవాలకు ప్రముఖులు హాజరై స్వామివారి దర్శించుకున్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, మాజీ ఎంపీపీ రాజు నాయక్ సర్పంచులు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . గ్రామ సర్పంచ్ గొల్ల శేకులు గొల్ల కుర్మ యాదవ సంఘం సభ్యులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ మల్లన్న స్వామి దయవల్ల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూరుగడ్డ గొల్ల కురుమ యాదవ సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ తాటి నర్సింలు, సర్పంచులు కోల శ్రీనివాస్ నాయక్, గణేష్ నాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ సారా ప్రతాప్ గౌడ్ గ్రామ పెద్దలు యువకులు, భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ను ఢీ కొట్టిన కారు, వ్యక్తి కి తీవ్ర గాయాలు



**నార్సింగి, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్)** : అతివేగంగా ప్రయాణిస్తున్న కారు ముందు వెళుతున్న ఆటో ను ఢీ కొట్టగా వ్యక్తి గాయ పడిన సంఘటన మండల పరిధిలోని జాతీయ రహదారి 44 సరోజినీ నగర్ వద్ద చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం గాజుల రామారం, హైదరాబాద్ కు చెందిన తుమ్మల సురేశ్ తన మిత్రుడు సీ.హెచ్ రమేష్ తో స్వంత పని నిమిత్తం స్వగ్రామం నుంచి ఈ నెల 1 న తన ఆటోలో రామాయంపేట కు బయలుదేరాడు. మార్గ మధ్యలో దాదాపు సా. 4:45 గంలకు సరోజినీ నగర్ వద్ద చేరుకోగానే హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు కారు లో ప్రయాణిస్తున్న కిషోర్ రెడ్డి (అనంతపూర్ నివాసి) కారు ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ముందు వెళుతున్న ఆటో ను వెనుక నుంచి ఢీ కొట్టగా అటో వెళ్ళి ముందు ఉన్న కరెంట్ స్తంభానికి ఢీ కొంది. ప్రమాదం లో అటో నడుపుతున్న సురేష్ కు కుడి కన్ను, తల వెనుక భాగం, కుడి చేతి కి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రునికి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సురేష్ బంధువులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు






# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు!



- **అనుమతి లేకుండా చెట్ల నరికివేత**
- **కళ్ళు మూసుకున్న పంచాయతీ పాలకవర్గం**
- **దురాగతంపై ప్రజల ఆగ్రహం**
- **ఫిర్యాదులతో కదిలిన అటవీశాఖ**
- **విచారణ చేపట్టిన అధికారులు**

**హత్నూర, ఫిబ్రవరి 3(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో అక్రమంగా చెట్ల నరికివేత ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామ పరిధిలో వేప చెట్లు దశాబ్దాలుగా నీడనిస్తూ, పర్యావరణానికి ఊపిరిగా నిలిచిన పెద్ద పెద్ద చెట్లను ఎవరి అనుమతి లేకుండా నరికి వేయడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పాలకవర్గం కళ్లు మూసుకున్నట్టుగా వ్యవహరించడం వల్లే ఈ దురాగతం చోటు చేసుకుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెట్ల నరికివేత జరుగుతున్న సమయంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయాన్ని గమనించిన కొందరు వార్డు సభ్యులు మండిపడ్డారు. స్థానికులతో కలిసి వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. నరికివేయబడిన చెట్ల సంఖ్య, అనుమతులు ఉన్నాయా లేదా అన్న అంశాలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో ఇప్పటికే పచ్చదనం తగ్గిపోతుండగా, ఇలాంటి ఘటనలు భవిష్యత్తు తరాలకు ప్రమాదకరమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “చెట్లు లేకపోతే మన జీవనం లేదు” అని పేర్కొంటూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పాలకవర్గం స్పందించి స్పష్టమైన వివరణ ఇవ్వాలని, ఇకపై ఇలాంటి అక్రమాలకు తావివ్వకుండా పర్యవేక్షణ పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దౌల్తాబాద్ లో చోటుచేసుకున్న ఈ ఘటన పాలకుల నిర్లక్ష్యానికి ప్రతీకగా మారిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పంచాయతీ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి పునాది అయితే, దౌల్తాబాద్ లో మాత్రం అది స్వార్థ రాజకీయాలకు బానిసగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాభివృద్ధి పేరుతో పచ్చదనాన్ని తాకట్టు పెట్టడం పాలకుల అసమర్థతకు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రజల ఆగ్రహం నేపథ్యంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.